**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**విజయవాడ,**
**తేదీ : 6 నవంబర్, 2020.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి,**
**గౌరవ ముఖ్యమంత్రి,**
**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,**
**వెలగపూడి.**

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : పాఠశాలల్లో కరోనా నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ....**

**ఆర్యా!**

లాక్‌డౌన్ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 2 నుండి 2020–21 విద్యా సంవత్సరాన్ని ప్రారంభించింది. ప్రస్తుతం 9,10 తరగతుల విద్యార్థులకు క్లాసులు జరుగుతున్నాయి. స్కూళ్ళు ప్రారంభించి నాలుగు రోజులే అవుతున్నా రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో పాఠశాలల్లో కరోనా బయటపడడం విద్యార్థుల తల్లితండ్రులకు ఆందోళన కలిగిస్తున్నది. ఇతర తరగతుల విద్యార్థులకు కూడా క్లాసులు ప్రారంభమైతే కేసులు మరింత పెరిగే ప్రమాదం ఉంది.

ప్రస్తుతం చలికాలం ప్రారంభమైంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ రానున్న మూడు నెలలు కీలకమని ప్రకటించింది. మన దేశంలో కొన్ని రాష్ట్రాల్లో రెండవ దశ, మూడవ దశ ప్రారంభమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో మరింత అప్రమత్తత అవసరం. అందువలన విద్యార్థులు, ఉపాధ్యాయుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి